# 'ఉష్ ఉష్'

## —ఆకెళ్ళ

మేడమీది గదిలో మూడంకెమీద ఫాన్ సెటప్ చేసి గచ్చు నేలమీద నీళ్ళు చల్లి పడుకున్నా— క్రింద నుంచి ఆవిర్లొస్తున్నాయ్. నిద్ర పట్టడం లేదు. రాత్రి కరెంటు కోత పుణ్యమా అని నిద్ర లేకుండా పోతే... పగలు వడగాల్పుధర్మమా— అని నిద్ర పట్టకుండా పోతోంది. ఒక్క చినుకు పడితే కాని... నేల తల్లికి... ప్రాణకోటికి తాపం తీరదురా మహదేవా! అనిపించింది. పాడికళ్ళు పడిపోయాయి. బద్ధకంగా అట్నుంచి ఇటు ఒత్తిగిల్లేను.

సరిగ్గా అప్పుడు "ఉష్... ఉష్!" అంటూ గుసగుస వినిపించింది. దాంతో నిద్రాదేవత ఎగిరి చక్కాపోయింది.

పక్కింటి రంగనాథరావు చాలా బిజీ మనిషి. ఆయన కోసం ఎక్కడెక్కడనించో పార్టీలు కార్లలో వస్తూ వుంటారు. ఆయనగారు కారెక్కుతూనో... దిగుతూనో మాత్రమే నా కళ్ళబడుతూ ఉంటాడు. అలాంటిది కోర్టుకి వేసంగి సెలవులు ఇస్తే మాత్రం... లుంగీ ఒకటి చుట్టుకుని అల్సేషన్‌లా... తోటలో తిరుగుతునే ఉంటాడు. దానికి కారణం ఆ తోటలో ఉన్న రెండే రెండు మామిడి చెట్లు...

ఆ తోటలో సపోటాలు, జీడిమావిళ్ళు, రాముసురి చెట్లు చాలా చెట్లు ఉన్నాయ్. అయితే అవన్నీ తోట మధ్యలో ఇంటి చుట్టు ప్రక్కల ఉన్నాయ్. మామిడి చెట్లు మాత్రం కాంపౌండ్ గోడని అనుకుని ఉన్నాయ్.

ఒక చెట్టు అయితే మరీ పిల్లల తల్లిలా భారంగా గోడమీదికి వాలిపోయి ఉంటుంది. కాయలు గుత్తులు గుత్తులుగా వేలాడుతూ దారిపోయే వాళ్ళ నోర్లు వూరిస్తు ఉంటాయ్. కాచే చెట్టుకే రాళ్ళదెబ్బలని... కొంటె కుర్రాళ్ళ రాళ్ళదెబ్బలు కూడా... పాపం ఆ చెట్టుకే ఎక్కువ. ఇందాకా వినిపించిన 'ఉష్... ఉష్' అందులో భాగమే.

ఆయేటికాఏడు కుర్ర వెధవలు పెద్దవాళ్ళవుతున్నారేమో... ఈ ఏడు రాళ్ళ ఆపరేషన్ మానేసి చడీ చప్పుడు లేని ఆపరేషన్ ఆరంభించేరు.

ఒకడిమీద ఒకడు ఒంగి నిలబడి. ఒకడు గోడ ఎక్కేశాడు. వాడు కాయలు తెంపి పడేస్తుంటే క్రిందవాళ్ళు కేచ్ పట్టేసి జేబుల్లో కుక్కేస్తున్నారు. గోడమీదకు ఎక్కినవాడి పేరు... హరి... ఆ పేరుతో వాడి స్నేహితులు వాడ్ని పిలవడం నేను చాలాసార్లు విన్నాను. వాడు ఉండటానికి నోట్లో.. నాలికలేని అమాయకుడిలా కనపడతాడు కాని దేవాంతకుడు. క్రిందటేడు రంగనాధరావు మామిడికాయల్లో పదో వంతు అయినా వాడి పంటిక్రిందకెళ్ళిపోయి ఉంటాయ్.

రంగనాధరావు ఇంట్లో లేడు కాబోలు ఇంకా రంగప్రవేశం చెయ్యలేదు. ఉంటే కాస్త శబ్దమయితే చాలు 'సిరికింజెప్పడు' స్టైల్లో కట్‌డ్రాయర్‌తోనైనా రోడ్ ఎక్కేసి కుర్రాళ్ళ వెంటపడతాడు. అలా ఆయన ఆ మోడల్‌లో వెంటపడ్డి ఓసారి ఓ సత్రకాయిగాడ్ని పట్టుకున్నాడు. పట్టుకుని పెద్దగా రంకెలేస్తూ చాలా హడావుడి చేశాడు.

ప్రస్తుతానికొస్తే ఈవాళ హరిగాడు చెట్టెక్కి కాయలు కోస్తుంటే రంగనాధరావు దొడ్లో ఏదో అలికిడయింది. హరిగాడు ఉలిక్కిపడి చెట్టుకొమ్మల మధ్యనక్కేడు.

నేను ఊపిరి బిగపెట్టి తోటలోకి చూశాను. బయట కొచ్చింది రంగనాధరావు కాదు అతని కూతురు. ఆ పిల్ల పేరు వెన్నెల. ఆమె నిజంగా వెన్నెలంతా పిండిబొమ్మ చేసినట్టు ఉంటుంది.

ఆ పింగాణీ బొమ్మకి ఇరవై ఏళ్లుంటాయ్. ఆ పిల్లకి జీవితం పూలపాన్పే... ఆ పాన్పులో చిన్న ముల్లులాంటి బాధ— తల్లి లేకపోవడం. రంగనాధరావు విడో అక్కే చిన్నప్పటి నుంచి ఆ బొమ్మని అతి జాగ్రత్తగా పెంచింది.

హరి గోడమీద ఉండగా ఆ పింగాణీ బొమ్మ బయటకొచ్చి గుమ్మంముందు వేలాడుతున్న వట్టి వేళ్ళ తడకలమీద రెండు చెంబుల నీళ్లు చల్లి లోపలకి వెళ్ళిపోయింది.

ఇంతలో నేనున్న గదిలో ఏదో అలికిడయింది. తల తిప్పిచూస్తే మా ఆవిడ.

ఈలోగా ఎప్పుడొచ్చిందో పింగాణి తోటలో కొచ్చింది. ఫకీరుగాడి ముఖం వికసించింది. ఎందువల్లో ఆమె కళ్ళల్లో ఏదో బెదురు ఉంది. ఫకీరు గోడ దూకేసి ఆమె దగ్గర కొస్తూ "నిన్న రాలేదని కోపమా వెన్నెలా" అన్నాడు.

"ఏమిటి చూస్తున్నారు?" అనడిగింది.

ఆ ప్రశ్న వెయ్యగానే గోడమీదున్న రాజు క్రిందనున్న మంత్రి గుర్తుకొచ్చి 'ఉష్' అంటూ మా ఆవిడకు సైగచేసి వీధిలోకి చూశాను.

ఈలోగా అక్కడ సీను మారిపోయింది. ఎప్పుడొచ్చి ఆగిందో రోడ్డుమీద ఓ ఆటో ఆగింది. అందులోంచి రంగనాధరావు, మరొకడు దిగేరు. ఆటో ఎవరిదోలే అనుకుని సత్రకాయిగాళ్లు అన్‌రడీగా ఉన్నారు. రంగనాధరావుని చూడగానే బిత్తరపోయి పరుగు లంఘించుకున్నారు.

పరుగెత్తే కుర్రాళ్ళని చూడగానే రంగనాధరావుకి సీను అర్థమైపోయింది. ఆటోకి డబ్బులైనా ఇవ్వకుండా వాళ్ళ వెంటపడ్డాడు.

ఇక్కడ గోడమీదనున్న హరిగాడు మాత్రం కొయ్యబొమ్మలా నిలబడిపోయాడు. వాడు రోడ్డు మీదకి దూకితే రంగనాధరావు చేతిలోకాకపోయినా రంగనాధరావుతో వచ్చినవాడి చేతిలో పడటం ఖాయం. అందువల్ల దిక్కుతోచక బిక్కచచ్చిపోయి నిలబడిపోయాడు.

ఈలోగా రంగనాధరావు సత్రకాయిల వెంట వీధి కొసవరకూ పరుగెత్తి ఇక లాభం లేదనుకుని వెనక్కి తిరిగేడు.

హరిగాడు దూకటమా? మానటమా? తేల్చుకోలేక గోడమీద కొమ్మలవారన నక్కి నిలబడిపోయాడు. వాడికెలా ఉందో చెప్పలేను కాని నాకు మాత్రం గుండె ఎక్కువసార్లు కొట్టుకుంటున్నట్టు అన్పించింది.

రంగనాధరావు తిరిగొచ్చి ఆటోకి డబ్బులిచ్చి పైకి చూడకుండానే... తనతో వచ్చిన పెద్దమనిషితో కుర్ర వెధవలవల్ల తనెన్ని ఇబ్బందులు పడుతుందీ చెప్పటం మొదలుపెట్టేడు. దాటేశాడులే అని నిట్టూర్చేంతలో రంగనాధరావుతో వచ్చిన తలమాసిన వెధవ

"చెట్టుమీద మరొకడు ఉన్నాడండి" అన్నాడు. తక్కున రంగనాధరావు తల పైకెత్తాడు.

నా గుండెలు గుబగుబలాడేయ్. ఇక హరిగాడయితే కంగారులో ఏం చెయ్యాలో తెలియక రంగనాధరావు నుంచున్న రోడ్డు వైపు కాక తోటలోకి ఉరికేడు.

"మీ తోట్లోకే ఉరికేడు" ఆ గడ్డంమాసిన వెధవ గావుకేక వేశాడు.

ఆ మాట విన్నాడో ఏంటో హరిగాడు. బోనులో ఇరుక్కున్నానని గ్రహించి చుట్టూ కలయచూసి పక్కనే ఉన్న గోడ దూకేసి పక్క ఇంటి మందార మొక్కల్లో నక్కేడు.

"ఆ వెధవ కామాక్షి గారి దొడ్లో దూకేడండి" అంది మా ఆవిడ.

"చూశాను. పోన్లెద్దు కుర్ర వెధవేగా" అన్నాను. రంగనాధరావు గేటు తీసుకుని ఇంట్లోకి పరుగెత్తుకొచ్చాడు.

హరిగాడు రంగనాధరావుకి కొన్ని గజాల దూరంలో ఉన్న మందార మొక్కల మధ్య ఉన్నాడు. నా గుండెలు గుబగుబలాడిపోయాయి. ఉండబట్టలేక గబగబా బాల్కనీలో కొచ్చి "పారిపోయేడండి వెధవ" అన్నాను.

ఆయన నాకేసి తిరిగి వీళ్ళతో పెద్ద తలనొప్పి అయిపోయిందండి అన్నాడు. నేను ఆయన మాటకు

సానుభూతిగా తలూపి ఏదో అంటుండగా హరిగాడు జారుకున్నాడు. ఆ విషయం రంగనాధరావుకి తెలీదు.

* * *

మూడురోజులు మన్నూ మిన్నూ ఏకమయిపోయి ఎడతెరిపి లేకుండా కొట్టింది వాన. నాలుగోరోజు కాస్త తెరిపిచ్చిందే కాని చలిగాలి ప్రచండంగా వీస్తోంది.

ఉలు స్వెట్టర్ వేసుకుని పైమీద శాలువా కప్పుకుని బాల్కనీలో నిలబడి చూస్తున్నాను.

సరిగ్గా అప్పుడే 'ఉష్... ఉష్...' అనే గుసగుస నా చెవిన సోకింది నేను బిగుసుకుపోయాను.


ఇలు ఇటూ గుసగుస ఆ గుసగుసలకు అర్థం నాకు తెల్సు. తల వెనక్కి తిప్పకుండానే ఆ గుసగుసలు కామాక్షమ్మగారి దొడ్లోంచని నేను చెప్పగలను.

కామాక్షమ్మ గారి కొడుక్కి క్రిందటేడు బెంగుళూరులో ఉద్యోగం వస్తే కొడుకు దగ్గరకు వెళ్ళిపోయిందామె. తన ఇంటిని పక్క వీధిలో ఉన్న వేలు విడిచిన మేనమామకి అప్పగించి ఎవరికైనా అద్దెకివ్వమని చెప్పి వెళ్ళిపోయిందామె.

ఆ వేలువిడిచిన మేనమామగారికి ఓ అబ్బాయి ఉన్నాడు. వాడి పేరు ఫకీరురావు. కొంతకాలం ఈ ఫకీరుగాడేదో చిట్‌ఫట్ కంపెనీలో పన్జేసేవాడట. ఓనాడు వాళ్ళ లెక్కల్లో ఏదో తేడా వచ్చి ఆ కంపెనీ వాళ్ళు ఎందుకైనా మంచిదని పోలీసుల్ని పిలిపించేరు.

ఆ విషయం తెల్సిన ఫకీరుగాడి నాన్న కంపెనీకి పరుగెత్తికెళ్ళి కొడుకుని అతి కష్టంమీద ఇంటికి తెచ్చుకోగలిగేడు. ఉద్యోగం.. సద్యోగం లేకపోయినా చూడ్డానికి మాత్రం ఆ ఫకీరుగాడు అప్పుడే పెట్లోంచి తీసిన మైసూరు శాండిల్ సబ్బులా నిండుగా ఘుమఘుమలాడిపోతూ ఉంటాడు. అందంగా నవ్వుతాడు. అందంగా డబ్బు సంపాదిస్తాడు.





అందంగా డబ్బు సంపాదించే కార్యక్రమంలో ఒక భాగంగా... కామాక్షమ్మగారింటిని కాలేజీ కుర్రాళ్ళకి అద్దెకిచ్చేశాడు. అందులో అయిదుగురో ఆరుగురో కుర్రాళ్ళు ఉంటున్నారు. వాళ్ళు అన్నమే వండుకుంటున్నారో సున్నమే వండుకుంటున్నారో నాకు తెలీదు కాని చూడటానికి దున్నపోతుల్లా ఉంటారు. కత్తిరింపు గడ్డాలు, భుజాల క్రాపులు మెళ్ళో మైనర్ గొలుసులు, నోట్లో సిగరెట్లు కళ్లలో రాత్రి

తాగిన మందు విషయాంటి హీరో సినిమాల్లో హీరోల్లా ఉంటారు.

ఆ ఇంట్లో దిగిన సాయంత్రమే ఈ కత్తిరింపు గడ్డంగాళ్లు... డాబాఎక్కి చదువులు మొదలుపెట్టారు. అది చదువుమీద శ్రద్ధకాదని ఆవేళకి రంగనాథరావు ఇంట్లో పింగాణి బొమ్మ మొక్కలకి నీళ్ల పోస్తుందని నేను తెల్సుకునే వేళకి.. ఫకీరు రావుగాడు రంగంలోకి దిగిపోయాడు. ఆ చున్నపోళ్ళకి ఏంచెప్పాడో ఏం వాళ్లు నీడ దిగిపోయారు. అప్పటినించి అక్కడ ఫకీరురావు మెలిదిరిగిపోవడం ఇక్కడ పింగాణి తళతళా నవ్వటం ఆరంభమయింది. ఈ ప్రేమాయణం ఆరంభమయిన దగ్గరనించి నాకు చిరాగ్గానేవుంది. ఇందాక ఉష్ శబ్దం ఆ ప్రేమాయణంలో భాగమే.

కళ్లతో మాట్లాడుకోవటాలు, విరహాలు, క్షమస్వరాలు... గాలిముద్దులు రోజురోజుకి పరిస్థితి చెయ్యి దాటిపోతోంది. ఫకీరుగాడు రెచ్చిపోతున్నాడు. నా కోపాన్ని నాలోనే అణచుకుంటూ కామాక్షమ్మ గారింటికేసి చూశాను. ఫకీరుగాడు గోడఅవతల నిలబడి ఉష్ ఉష్ అంటున్నాడు కాని ఆ బొమ్మ ఇంకా రంగంలోకి రాలేదు.

నా గదిలోకి ఎవరో వచ్చినట్లు తల తిప్పి చూసాను. గదిలోంచి మా ఆవిడ బాల్కనీలోకి వస్తుంది.

ఏదో అనబోయిన మా ఆవిడ్ని 'ఉష్' ఉండు అని సైగ చేసాను.

ఈలోగా ఎప్పుడొచ్చిందో పింగాణి తోటలో కొచ్చింది. ఫకీరుగాడి ముఖం వికసించింది. ఎందువల్లో ఆమె కళ్ళల్లో ఏదో బెదురు ఉంది. అది గ్రహించకుండా ఫకీరు గోడ దూకేసి ఆమె దగ్గర కొస్తూ " నిన్న రాలేదని కోపమా వెన్నెలా" అన్నాడు.

పింగాణి గాభరాగా "మా నాన్న ఇంట్లో ఉన్నాడు" అంది అతన్ని గోడకేసి తోసేస్తూ.

అదే వేళకి 'వెన్నెలా' అని పిలుస్తూ రంగనాథరావు ఫీల్డ్‌లోకి దిగిపోయాడు. రంగనాథరావు ఫీల్డ్‌లోకి దిగడం ఫకీరుగాడు గోడదూకి వెళ్ళిపోవడం సెకను తేడాలో జరిగింది. అయినా ఎవరో గోడ దూకినట్లు అన్పించింది కాబోలు రంగనాథరావు అల్సేషన్‌లా గోడకేసి పరుగెత్తాడు.

గోడదూకిన ఫకీరు లేవకుండా అలాగే మందార మొక్కల్లో నక్కేడు.

"ఎవరే ఎవరే గోడ దూకింది. రంగనాథరావు కూతురికేసి కోపంగా చూసి అడిగేడు.

"ఎవరులేరు నేనెవర్నీ చూడలేదు" కత్తివేటుకి నెత్తురుచుక్కలేనంతగా పింగాణి ముఖం పాలిపోయింది.

రంగనాథరావు అనుమానంగా ప్రక్కదొడ్లోకి చూస్తున్నాడు.

"గోడ దూకింది ఫకీరుగాడు... అదిగో మందార మొక్కల్లో ఉన్నాడు" అని నేను గొంతు విప్పి అరవబోయాను.

నా ప్రయత్నాన్ని గమనించిన మా ఆవిడ "మీరూరుకోండి" అనేసింది.

సరిగ్గా అప్పుడే ఆ ఇంట్లో ఉండే కుర్రాళ్లు తాళం వేసి బయటికి వెళ్తూ ఆగేరు.

"ఏమిటి సార్ చూస్తున్నారు?" వాళ్ళలో ఒకడు అడిగేడు.

"ఇలా ఎవరో దూకేరు?" అనుమానంగా చూశాడు రంగనాథరావు.

"అవును... దూకటం నిజమే... పారిపోయింది"

"ఎవరూ?"

"తెల్ల పిల్లి సార్... మా ప్రాణాలు తోడేస్తోంది అన్నాడతను. అనేసి ఇంకేమి చెప్పటానికి లేనట్లు వెనక్కి తిరిగేడు.

రంగనాథరావు ఆ కుర్రాళ్ళని అనుమానంగా చూస్తూ వెనక్కి తిరిగేడు. రంగనాథరావు వెనక్కి తిరగ్గానే కుర్రాళ్ళు సైగ చేశారు. ఫకీరు మెల్లిగా పాక్కుంటూ వెళ్ళి వాళ్ళలో కల్సిపోయాడు. దాంతో నేనో నిర్ణయానికి వచ్చాను.

మహారాజశ్రీ రంగనాథరావుగార్కి,

దయచేసి ఈ ఉత్తరం పూర్తిగా చదవండి. మీ కుమార్తె వెన్నెల ప్రవర్తన బాగోలేదు. ఆమె కామాక్షమ్మగారి బంధువు ఫకీరు గాడితో ప్రేమాయణం సాగిస్తోంది. ఆ ఫకీరుగాడికి ఆ ఇంట్లో అద్దెకున్న గడ్డం వెధవల సపోర్టు కూడా వుంది. అందువల్ల మీరు తగిన శ్రద్ధతీసుకుని ఆ అమ్మాయిని కట్టడి చేసుకోండి. చేతులుకాలేక ఆకులు పట్టుకుని ప్రయోజనం లేదుకదా

ఇట్లు

ఆకాశరామన్న

"ఏమిటే ఉత్తరం. ఎందుకు మీకే అక్కర్లేని పన్లూ" ఉత్తరం చేత్తో పట్టుకుని చిరాగ్గా అడిగింది మా ఆవిడ.

"రంగనాథరావు వెనుక ఇంత అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోనా?"

"అప్పుడయితే రంగనాథరావు వెనుక జరిగే మామిడికాయల దొంగతనాన్ని ఎందుకు సమర్థించేరు" ఎదురు ప్రశ్న వేసింది మా ఆవిడ.

"అదీ ఇదీ ఒక్కటేనా... ఆపిల్ల జీవితాన్ని వాడు 'ఉష్... అది మీకు తప్పనిపించలేదు. ఇదీ కుర్రాళ్లకి తప్పనిపించటం లేదు. అందుకే వాళ్లు ఫకీరుని సపోర్టు చేస్తున్నారు.'

"అది కాదు"

'ఉష్' ఆకాశరామన్న ఉత్తరం ముక్కలు ముక్కలుగా పెనుగాలికి ఆకాశంలో ఎగురుతుంటే చూస్తూ నిలబడ్డాను. *



## భర్త

నిద్రలోంచి లేచి కోపంగా అంది భార్య—

"మీకెన్నిసార్లు చెప్పాలి? నేను నిద్రపోతున్నప్పుడు మాట్లాడ వద్దని?"

"ఇంకెప్పుడు మాట్లాడనే? నీవు నిద్రపోయాకే గదా నాకు మాటాడే అవకాశం దొరికేది!" వాపోయాడు భర్త.

—సిరిసిల్లా రశీద్ శిక్షక్

(జంగంపల్లి)

